విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:195 | volume: 1, Issue:195 | గురువారం 12 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : 3.00

## అస్సాంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న

# ప్రధాని నరేంద్ర మోదీ



– ఫిబ్రవరి 14న అస్సాం పర్యటన...
– డిబ్రుగఢ్ జిల్లాలో జాతీయ రహదారిపై అత్యవసర విమాన దిగుబడి పట్టీ వినియోగం..
– ఈశాన్య ప్రాంతంలో తొలి రహదారి ఆధారిత విమాన సదుపాయం..


**డిబ్రుగఢ్, ఫిబ్రవరి 11 :** ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరి 14న అస్సాం రాష్ట్రాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కీలక కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా డిబ్రుగఢ్ జిల్లా పరిధిలోని చాబువా ప్రాంతంలో డిబ్రుగఢ్--మోరాన్ జాతీయ రహదారి మార్గంపై నిర్మించిన అత్యవసర విమాన దిగుబడి పట్టీపై ప్రధాని ప్రయాణించే విమానం దిగడం, తిరిగి ఎగిరిపోవడం జరగనుంది. ఈశాన్య భారతదేశంలో రహదారి ఆధారంగా నిర్మించిన తొలి అత్యవసర విమాన సదుపాయం ఇదే కావడం విశేషం. రక్షణ అవసరాలు, విపత్తు నిర్వహణ వంటి సందర్భాల్లో ఈ దిగుబడి పట్టీ ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు. ఈశాన్య ప్రాంత మౌలిక వసతుల అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా భావిస్తున్నారు. ప్రధాని పర్యటనతో అస్సాంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభించనుందని ప్రభుత్వం పేర్కొంది.

# డిప్రెషన్ ఒక్కటే కారణం కాదు



**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** విజయశాంతి రెడ్డి మృతి కేసులో డిప్రెషన్ ఒక్కటే కారణమని ప్రచారంలో ఉన్న వార్తలను పోలీసులు ఖండించారు. ఆమె కేవలం మానసిక ఆందోళన కారణంగా ఆత్మహత్య చేసుకుందని చెప్పడం సరైనది కాదని స్పష్టం చేశారు. ఈ కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.రైల్వే పోలీసులు మాట్లాడుతూ, సూసైడ్‌కు డిప్రెషన్ మాత్రమే కారణం కాదని పేర్కొన్నారు. ఘటనకు దారితీసిన ఇతర అంశాలపై కూడా విచారణ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు కుటుంబ సభ్యులు సహా మొత్తం 12 మందిని విచారించినట్లు తెలిపారు. ఆఫీసులో ఆమెతో కలిసి పనిచేసిన సహోద్యోగుల వాంగ్మూలాలను కూడా నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యక్తిగత, వృత్తి సంబంధిత అంశాలను పరిశీలిస్తూ దర్యాప్తును ముందుకు తీసుకెళు న్నామని తెలిపారు.ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత కేసులోని చిక్కుముడి వీడే అవకాశముందని పోలీసులు తెలిపారు. అన్ని ఆధారాలను పరిశీలించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

# స్నేహసేతువుల బలోపేతం
## దిశగా భారత్–బహ్రెయిన్ చర్చలు



**రిఫ్ఫా, ఫిబ్రవరి 11 :** భారత నౌకాదళ ఉప ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ తరుణ్ సోబతి బహ్రెయిన్ యువరాజు, సాయుధ దళాల ఉప సర్వోన్నతాధికారి మరియు ప్రధాన మంత్రి సల్మాన్ బిన్ హమద్ అల్ ఖలీఫాను రిఫ్ఫా రాజప్రాసాదంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా భారత్--బహ్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై విస్తృత చర్చలు జరిగాయి.ఇరు దేశాల నౌకాదళాల మధ్య సమాచార మార్పిడి, సంయుక్త శిక్షణ, సామర్థ్య నిర్మాణం, భవిష్యత్ యుద్ధ సన్నద్ధత వంటి అంశాలపై చర్చలు కేంద్రీకృతమయ్యాయి. సముద్ర భద్రత, ప్రాంతీయ స్థిరత్వం విషయంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. భారత్--బహ్రెయిన్ స్నేహ సంబంధాలను మరింత బలపరిచే దిశగా ఈ భేటీ కీలకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఇరు దేశాల నౌకాదళాల మధ్య అనుసంధానం పెంపు ద్వారా సముద్ర భద్రతలో సమన్వయం మెరుగుపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతానికి పైగా విజయం కాంగ్రెస్‌దే

# మంత్రి పొన్నం ప్రభాకర్




– రెండు సంవత్సరాల్లో ప్రజాపాలన పథకాల అమలుపై విశ్వాసం...
– కేంద్రం నిధులు ఇవ్వకుండా వివక్ష చూపుతోందని విమర్శ...

**హైదరాబాద్, ఫిబ్రవరి 11** : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసిందని, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రవ్యాప్తంగా 80 శాతానికి పైగా మున్సిపాలిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలసి ఎన్నికల వాతావరణాన్ని అపహాస్యం చేశాయని ఆరోపించారు. ఎక్కడికక్కడ ఘర్షణ వాతావరణం సృష్టించి భౌతిక దాడులకు దిగారని విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేశారని, ప్రభుత్వాన్ని బదనం చేసే కుట్రలు పన్నారు అన్నారు. పోలీసులపై దాడులు, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. పది సంవత్సరాల పాలనలో మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వలేని బీజేపీ ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రెండు సంవత్సరాల ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధిని పట్టణాల్లోనూ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.కేంద్రం నుండి నిధులు విడుదల చేయకుండా వివక్ష చూపుతోందని, అయినప్పటికీ ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత వారిదేనని, అమలు చేసే వరకు కాంగ్రెస్ నిలదీస్తుందని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# జూబ్లీహిల్స్, ఖానామెట్‌లో రూ.1003 కోట్ల
## ప్రభుత్వ భూమి కాపాడిన హైడ్రా




**హైదరాబాద్, ఫిబ్రవరి 11 :** జూబ్లీహిల్స్, ఖానామెట్ ప్రాంతాల్లో భారీ విలువ కలిగిన ప్రభుత్వ భూములను హైడ్రా అధికారులు కాపాడారు. మొత్తం రూ.1003 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిని ఆక్రమణల నుంచి రక్షించినట్లు తెలిపారు. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి బుధవారం చర్యలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లో అపోలో ఆసుపత్రి ఔట్ గేట్‌కు ఎదురుగా ఉన్న సుమారు రెండు ఎకరాల పార్కులో 150 గజాల మేర ఆక్రమణ జరిగినట్లు నిర్ధారించారు. లేడీస్ హాస్టల్ నడుపుతున్న కిరాయిదారుడు పార్కులోకి సుమారు 50 గజాలు చొచ్చుకెళ్లి మూడంతస్తుల నిర్మాణం చేపట్టడంతో పాటు, మరో 100 గజాలను హద్దులు వేసుకుని సొంత వినియోగానికి మార్చుకున్నట్లు గుర్తించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించి, మూడంతస్తుల నిర్మాణాన్ని కూల్చివేసి పార్కుకు కంచె వేశారు. ఆక్రమణకు పాల్పడిన వారిపై పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.ఇక హైటెక్స్ ఎగ్జిబిషన్ కేంద్రానికి సమీపంలోని ఖానామెట్‌లో ఆల్ ఇండియా వెలమ సంఘానికి కేటాయించిన ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిపై కూడా ఆక్రమణ ప్రయత్నాలు వెలుగులోకి వచ్చాయి. ఈ భూమి విలువ సుమారు వెయ్యి కోట్లకు పైగా ఉంటుందని అంచనా. కోర్టు స్టే ఉన్న నేపథ్యంలో వెనుక వైపు నుంచి మట్టి పోసి భూమిని కబ్జా చేస్తున్నారనే ఫిర్యాదులు అందడంతో హైడ్రా అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు.స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలకు అవకాశం లేకుండా ఐదు ఎకరాల మేర కంచె వేసి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రజా వాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందన చూపి ప్రభుత్వ భూములను రక్షించడం తమ బాధ్యత అని హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. ప్రజా ఆస్తులను కాపాడేందుకు కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# కారులో ముగ్గురి హత్య కేసు ఛేదన



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 : దేశ రాజధాని న్యూఢిల్లీలో కారులో ముగ్గురు మృతదేహాలు లభించిన కేసును పోలీసులు ఛేదించారు. తొలుత ఇది ఆత్మహత్యగా అనుమానించినా, దర్యాప్తులో అది పక్కా హత్య అని తేల్చారు. విషం కలిపిన లడ్డూలు ఇచ్చి ముగ్గురిని హత్య చేసిన బాబాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఫిబ్రవరి 8న పీరాగఢి పైవంతెనపై నిలిపిన కారులో ముగ్గురు వ్యక్తులు మృతిచెందినట్లు సమాచారం అందడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రారంభంలో ఆత్మహత్యగా భావించినా, కుటుంబ సభ్యులు ఆ అనుమానాన్ని తోసిపుచ్చడంతో పోలీసులు కోణం మార్చి విచారణ చేపట్టారు. మృతులను నంగ్లీ డెయిరీ ప్రాంతానికి చెందిన 76 ఏళ్ల రణధీర్, బాప్రోలా ప్రాంతానికి చెందిన 42 ఏళ్ల శివ నరేష్, జహంగీర్‌పురికి చెందిన 40 ఏళ్ల లక్ష్మీగా గుర్తించారు. దర్యాప్తులో ఉత్తరప్రదేశ్‌లోని ఫిరోజాబాద్‌కు చెందిన కమ్రుద్దీన్ అనే వ్యక్తి లోని ప్రాంతంలో తాంత్రిక కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అవి సేవించిన తర్వాత ముగ్గురు స్పృహ కోల్పోగా, వారి వద్ద ఉన్న రూ.2 లక్షలు తీసుకుని అక్కడి నుంచి పారిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసు అధికారి తెలిపారు.

# మైక్రో ఫైనాన్స్ ఆగడాలు

**-రాత్రివేళ కస్టమర్లపై ఒత్తిడి, దురుసు ప్రవర్తన...**
**-పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని బెదిరింపులు...**

**ఎల్కతూర్తి ఫిబ్రవరి 11 మనవార్త ప్రతినిధి**

హనుమకొండ జిల్లా ఎల్కతూర్తి మండలం దామెర గ్రామంలో మైక్రో ఫైనాన్స్ సంస్థల ఆగడాలు కలకలం రేపుతున్నాయి. సోమవారం రాత్రి వేళ మైక్రో ఫైనాన్స్ యాజమాన్యానికి చెందిన సిబ్బంది కస్టమర్ల ఇళ్ల వద్దకు వెళ్లి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.స్థానికుల కథనం ప్రకారం రుణ వాయిదాల పేరుతో రాత్రి సమయంలో ఇళ్లకు వచ్చిన సిబ్బంది కస్టమర్లతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అసభ్య పదజాలంతో దూషించారని బాధితులు వాపోతున్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలోనే అవమానకరంగా మాట్లాడటం వల్ల మానసిక ఒత్తిడికి గురయ్యామని పలువురు తెలిపారు.ఇంతటితో ఆగకుండా మైక్రో ఫైనాన్స్ ప్రతినిధులు స్థానిక పోలీస్ స్టేషన్లో కస్టమర్లపై ఫిర్యాదు చేస్తామని వేధింపుల గురి చేస్తున్నారు అని అంటున్నారు మైక్రో ఫైనాన్స్ కస్టమర్లు పై ఈ వివాదము మరింత వివాదాస్పదంగా మారింది. రాత్రి 9:00 గంటలకు ఇళ్ల వద్దకు వచ్చి వేధించడం నిబంధనలకు విరుద్ధమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై మైక్రో ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాత్రి వేళల్లో వసూళ్లు చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు

# పారగాట్ నుండి శ్రీ బాబు సింగ్ మహారాజ్ సందేశం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 11**

ఫారఘడ్ నుండి శ్రీ బాబూసింగ్ మహారాజ్ సందేశం మన గిరిజన జన సమితి పై మాట్లాడుతూన్నారు. మరియు మంచి ఆదేశాలు ఇస్తున్నారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గొరబంజారా వినోద్ నాయక్ ఒక సందేశం ఇవ్వడానికి మన ముంధుకు వచ్చారు ఈయన ఒక భక్తుడు బంజారా ప్రజలకోసం ఒక పార్టీ ఏర్పాటు చేశారు పార్టీ పేరు(గిరిజన జన సమితి)ఈ బంజారాల కోసం, అందరి కోసం గ్రామం లో ఊర్లో మండలలో జిల్లా లో రాష్టం లో ఏ సమస్యలు అయినా ఉన్న వాళ్ళకి సహాయం చేయడానికి మరియు పరిష్కరించాడానికి మన ముందుకు వచ్చారు. మన వినోద్ నాయక్ మరియు ఫారఘడ్ లో కూడా మహారాజులతో విచారం చర్చకు పాల్గొనడం జరిగింది.వినోద్ నాయకు బాలకిషన్ నాయక్ వాళ్ళకి మంచి జరగాలని మరియు ఆశీస్సులతో ఉండాలని కోరుకుంటున్నారు( సేవాలాల్ మహారాజ్ , జగదాంబ దేవి )ఈయన మీద విశ్వాసం ఉంచి ఈ పార్టీని ముందుకు తీసుకుపోవడానికి బంజారాలకు, అందరికి సహకరించాలని కోరుకుంటున్నాం వినోద్ నాయక్ ఫౌండర్ అఫ్ టీజీ గిరిజన జన సమితి ప్రెసిడెంట్)(బాలకిషన్ నాయక్ గిరిజన జన సమితి ప్రెసిడెంట్ అఫ్ నిజామాబాద్)శ్రీ బాబుసింగ్ మహారాజ్ గారికి ప్రత్యేక మరియు హృదయ పూర్వకంగా ధన్యవాదములు తెలుపుతున్నాం వినోద్ నాయక్ టీజీ, బాలకిషన్ నాయక్ నిజామాబాద్

# ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్న 85 సంవత్సరాల వృద్ధురాలు



**గజ్వేల్ ఫిబ్రవరి 11 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ మాతృమూర్తి ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు రాజ్యాంగం కల్పించిన ఓటు ఎంతో అమూల్యమైనదని అన్నారు

# మద్యం విక్రయిస్తే లక్ష ఫైన్ -పట్టిస్తే 50 వేల నజరానా



**నార్సింగి ఫిబ్రవరి 11 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో బెల్ట్ షాపుల నిర్వహణను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ మేరకు బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సంతోష్, ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో విస్తృత చర్చ అనంతరం మద్యనిషేధ తీర్మానాన్ని ఆమోదించారు. సర్పంచ్ ఎన్నికల లో ఇచిన హామీ ప్రకారం ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు సర్పంచ్ సంతోష్ తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపుల వల్ల యువత చెడు అలవాట్లకు లోనవడం,కుటుంబాల్లో గొడవలు పెరగడం,శాంతి భద్రతలకు విఘాతం కలగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు,యువజన సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో మద్యం క్రయ విక్రయాలపై పూర్తి నిషేధం విధించాలని అక్రమ విక్రయాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ఎవరైనా తీర్మానానికి వ్యతిరేకంగా మద్యం అమ్మితే వారికి 1 లక్ష రూ, కొన్న వారికి 50 వేలు జరిమానా విధించాలని, అదే విధంగా మద్యం అమ్మేటప్పుడు పట్టించిన వారికి 20 వేలు నజరానా ఇస్తామని తీర్మానం చేశారు.గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాభివృద్ధి,సామాజిక ప్రశాంతత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# ఎక్సెల్ హాస్పిటల్ సమీప ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు శాశ్వత పరిష్కారం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 11 మన వార్త :** అల్వాల్ సర్కిల్లోఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాక నిలిచిపోయిన ఎక్సెల్ హాస్పిటల్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. స్థానికుల నిరంతర విజ్ఞప్తులు, ఫిర్యాదుల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రదేశానికి మార్చే పనులు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ ట్రాన్స్‌ఫార్మర్ రద్దీ ప్రాంతంలో ఉండటంతో పాటు ఆసుపత్రి సమీపంలో ఉ ండటం వల్ల స్థానికులు భద్రతా పరమైన ఆందోళనలు వ్యక్తం చేస్తూ వచ్చారు. ముఖ్యంగా బండబస్తీ ప్రాంత వాసులు ఎన్నోసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే.తాజాగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇతర ప్రదేశానికి తరలించడంతో ప్రమాద అవకాశాలు తగ్గి, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపశమనం కలిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్థలాన్ని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు నాణ్యతతో, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమస్య పరిష్కారంతో బండబస్తీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, సహకరించిన అధికారులకు మరియు ప్రజాప్రతి నిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు ఎస్పీ మహేందర్



**రామాయంపేట ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి )** రామయంపేటలో మున్సిపల్ ఎన్నికలు కొనసాగుతున్నాయి ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు వస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు, వృద్ధులు వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ట్రై సైకిల్లను ఏర్పాటు చేశారు, ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు, ఓటర్ లిస్టులో తమ పేరును చూసుకోవడం కోసం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసిబిఎల్ఓ లను అందుబాటులో ఉంచారు, అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్ లు, ఏఎన్ఎంలు, ఏర్పాటుచేసి మందులను అందుబాటులో ఉంచారు, పోలింగ్ కేంద్రాల పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు భవ్య టీవీలో ఓటు హక్కును వినియోగించుకోవాలని వస్తున్నటువంటి వీడియోలను ప్రతినిధి నరేందర్ చూపించడంతో ఆయన అభినందించారు. పోలింగ్ కేంద్రాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ లు పరిశీలించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేయాలని వారు తెలిపారు, గ్రామపంచాయతీ ఎన్నికలలో 90 శాతం ఓటు హక్కును వినియోగించుకున్నారని మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం తప్పకుండా 100% ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి ఒక్కరు ఓటు వేయాలని, సెలవు రోజు ఉన్నదని ఇంటికే పరిమితం కాకుండా తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని వారన్నారు, రామయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఐదు సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వద్ద ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజనీకుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌస్ ఉద్దీన్ మున్సిపల్ ఎన్నికల అధికారి రాధా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# బాలున్ని చితక బాదిన అంగన్వాడీ టీచర్



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11 :**

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సల్వాజీ రాణి, తమ కుమారున్ని కొట్టి గాయపరిచిన అంగన్వాడీ టీచర్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి విజయ్ కుమార్, లక్ష్మి, లు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు, వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి ప్రతిరోజు లాగా మంగళవారం ఉదయం తమ కుమారుడు విద్వాస్, ( 4 ) ను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువెళ్లి కూర్చోబెట్టి ఇంటికి వచ్చానని ఒంటి గంట ప్రాంతంలో అంగన్వాడి టీచర్ రాణి, మీ కుమారునికి జ్వరం వచ్చిందని ఫోన్ చేసి చెప్పగా తాను వెంటనే అంగన్వాడి కేంద్రానికి వెళ్లి చూడగా తణ కొడుకు వెక్కి వెక్కి ఏడుస్తున్నాడని కుడి కన్ను కమిలిపోయి ఉబ్బి రక్తం గడ్డ కట్టిన గాయముందని వీపుపై చేతులపై చితిక బాధిన గాయాలున్నాయని ఏమయిందని ఎవరు కొట్టినారని టీచర్ ను అడుగుతే పిల్లలే కొట్టుకున్నారని పొంతనలేని సమాధానం చెబుతుందని మంగళవారం కేవలం ముగ్గురు పిల్లలే హాజరయ్యారని బాలుని తల్లిదండ్రులు విజయ్ కుమార్, లక్ష్మి, లు విలేకరులకు రోదిస్తూ తెలిపారు, ఈ విషయంపై ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి,కి ఫిర్యాదు చేశామని ఐసిడిఎస్ అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామని అంగన్వాడి టీచర్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని వారు కోరారు,విచారణ జరిపి చర్యలు సిడిపివో ఉమా రాణి బాలున్ని చితిక బాదినట్లు అంగన్వాడి టీచర్ పై వచ్చిన ఆరోపణలనలపై విచారణ జరిపి చర్యలు చేపడుతామని సిడిపివో ఉమారాణి చెప్పారు, అంగన్వాడి టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన సిడిపివో వెంకటాపురం గ్రామంలోని అంగన్వాడి భవనానికి అంగన్వాడీ కేంద్రం అనే బోర్డు లేకపోవడంపై వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ రాణి, పై సిడిపివో ఉమారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు, వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న సూపర్వైజర్ ను ఆమే ఆదేశించారు.

# కొండాపూర్ గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై గౌడ కులస్థుల దాడి



**– ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్..**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ(మన వార్త) ఫిబ్రవరి 11**

సిరికొండ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఫిబ్రవరి 8వ తేదీన ఎల్లమ్మ పండుగ సందర్భంగా అత్యంత హేయమైన ఘటన చోటుచేసుకుంది. పండుగలో భాగంగా డప్పు కొడుతున్న ప్రభాకర్ అనే మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కన్నపురం సాయి కుమార్ గౌడ్, కన్నపురం ప్రశాంత్ గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులు అకారణంగా దాడికి దిగారు.ఘటన వివరాలు:బాధితుడు ప్రభాకర్ తన కుల వృత్తిలో భాగంగా డప్పు కొడుతుండగా, నిందితులు ఇద్దరూ వచ్చి అతడిని కులం పేరుతో "మాదిగ లంజా కొడకా" అంటూ అత్యంత అసభ్య పదజాలంతో దూషించారు. అంతటితో ఆగకుండా, ప్రభాకర్ టీషర్టును చింపివేసి, అతను వాడుతున్న డప్పును పగలగొట్టి తీవ్రంగా అవమానించారు. బహిరంగంగా ఒక దళిత వ్యక్తిపై ఇలాంటి దాడి చేయడం మానవత్వానికే మచ్చ.ఈ ఘటన పై గ్రామ సర్పంచ్ మరియు వీడీసీ సభ్యులు ఇరువురు.కుల సంఘాలను పిలిచి ఈ విషయమై ఇద్దరిని సముదయించి యధావిది గ అందరూ కలిసి పండగ చేసుకోవాలని చెప్పిగా మాదిగ కుల సంఘము సభ్యులు ఒప్పుకున్నారు. కానీ గౌడ కుల సభ్యులు ఒప్పుకోలేదు అంటే దాడి మామిదే మమ్ములను గుడికి రానివ్వని నీచ పరిస్థితులు నెల కొన్నాయి.బాధితుడు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు కన్నపురం సాయి కుమార్ గౌడ్, కన్నపురం ప్రశాంత్ గౌడ్లపై రాజ/రూ అట్రాసిటీ చట్టంలి కింద తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన వారిపై కఠినమైన శిక్ష పడేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలి.కులం పేరుతో దూషిస్తూ, శారీరక దాడులకు పాల్పడే ఇలాంటి అహంకార పూరిత చర్యలను సమాజం సహించదు. బాధితుడికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుందిలి అట్లాగే బండ ప్రభాకర్ మాదిగ గారిని డప్పు కొట్టె విషయం లో బూతులు తిడుతూ భాతికంగా గాయపరచడం హ్య?యమైన చర్య ఇంకా ఈ కులదురాహకం ఇంకా ఎన్ని రోజులు ఇటువంటి చర్యల వలన మా దళిత బిడ్డలు తిరగబడితే చర్య కు ప్రతి చర్య జరుగుతుంది కాబట్టి ఈ సమస్య ను చట్ట పరంగా చర్యలు జరగాలి.

# జిల్లాస్థాయి సీఎం కప్పులో మధిర నియోజకవర్గ క్రీడాకారులు విజయ దుందుభి



**మధిర, ఫిబ్రవరి11( మన వార్త):**

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిన్న జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో మధిర నియోజకవర్గ క్రీడాకారులు ఉ త్తమ ప్రతిభ కనబరిచారు, అని మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు వై చిన్ని తెలియజేశారు నిన్న జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో మధిర నియోజకవర్గానికి ఖో ఖో విభాగంలో బాలికలు మొదటి బహుమతి, బాలురు మొదటి బహుమతి సాధించారు. అలాగే కబడ్డీలో బాలికలు రెండో బహుమతి, బాలురు మూడో బహుమతి గెలుచుకున్నారు. మన క్రీడాకారుల పట్టుదల, కృషి ఫలితంగా ఈ విజయాలు వచ్చాయి" అని పేర్కొన్నారు. ఇదే విషయమై రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ క్రీడా అభివృద్ధికి నిబద్ధమైన నాయకుడు, మధిర క్రీడాకారుల గురించి మాట్లాడుతూ,మీ ప్రతిభ, అచంచల ఎదగాలని, మీ ఉపాధ్యాయుల కృషి మీ పట్టుదల వలన ఈ విజయాలు సాధించారని, ఇలాంటి విజయాలు ఇంకా ఎన్నో సాధించాలని, వారికి హృదయపూర్వక అభినందాలు తెలుపుతూ, గ్రామీణ యువతకు క్రీడాలు అవకాశాలు కల్పించడమే సీఎం కప్ లక్ష్యం అని. మీ విజయాలు మధిర నియోజకవర్గాన్ని, ఖమ్మం జిల్లాను గర్వపడేలా చేశాయి. రాష్ట్ర స్థాయి వరకు ముందుకు సాగి మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ రాంబాబు , మధిర మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు , మండల విద్యాశాఖ అధికారి వై .ప్రభాకర్, , మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మధిర టౌన్ సిఐ రమేష్ మరియు క్రీడాకారులను మరియు నియోజకవర్గ పిడి ఓ పిఈటి లను అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి మధిరకు క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## మంగాపురం కాలనీ పార్క్ అభివృద్ధిపై డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు పర్యటన



**–సీనియర్ సిటిజన్లతో కలిసి వ్యాయామంలో పాల్గొన్న డిసి.**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 11మన వార్త** : అల్వాల్ సర్కిల్ పరిధిలోని మంగాపురం కాలనీ పార్క్‌ను కాలనీ అధ్యక్షుడు రాకేష్ ఆహ్వానం మేరకు డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు, డీఈ సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పార్క్ అభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు, ముఖ్యంగా లయన్స్ వాకర్స్ సొసైటీ సభ్యులు మరియు సీనియర్ సిటిజన్ల కోసం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. పార్క్‌లో ఉదయం వేళల్లో వ్యాయామం, నడక కోసం వచ్చే వృద్ధుల భద్రత దృష్ట్యా అదనపు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని సభ్యులు కోరగా, దీనిపై డిప్యూటీ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అదనపు వీధి దీపాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భనలో భాగంగా డిప్యూటీ కమిషనర్ భోగేశ్వరులు సీనియర్ సిటిజన్లతో కలిసి ఉదయం వ్యాయామం కార్యక్రమంలో పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం కాలనీ సభ్యులు, లయన్స్ వాకర్స్ సభ్యులు కలిసి అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంగాపురం కాలనీ సభ్యులు, లయన్స్ వాకర్స్ అధ్యక్షుడు రాయుడు,లయన్స్ వాకర్స్ సభ్యులు, గోట్టిముక్కుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పార్క్ అభివృద్ధికి అధికారుల సహకారం లభించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో లెక్కింపు కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు



**సిద్ధిపేట జిల్లా, ఫిబ్రవరి 11, మన వార్త ప్రతినిధి**

తెలంగాణరాష్ట్రరెండవసాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల ఫిబ్రవరి 13న సిద్ధిపేట కమిషనరేట్ పరిధిలోని నాలుగుకేంద్రాలలో (చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక,గజ్వేల్,మున్సిపాలిటీ పరిధిలలో) జరగనుంది. ఈసందర్భంగాశాంతిభద్రతలను పరిరక్షించేందుకు లెక్కింపు కేంద్రాల వద్ద సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రశ్మి పెరుమాళ్ 163 బి ఎన్ ఎన్ ఎన్(గతంలో సెక్షన్144)ప్రకారంనిషేధాజ్ఞలు జారీచేయడమైనది. ఐదులేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులుగుమిగూడటం ఎటువంటి ఊరేగింపులు నిర్వహించడం నిషిద్ధం. లెక్కింపు కేంద్రాలకు ఒక కిలోమీటరు పరిధిలో కర్రలు, లాఠీలు, మారణాయుధాలు లేదా ఇతర ప్రమాదకర వస్తువులుతీసుకురాకూడదు. బహిరంగప్రదేశాల్లో,రహదారులపై షామియానాలు, పందిళ్లు లేదా వేదికలు ఏర్పాటు చేయరాదు. మైకులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ స్పీకర్ల ద్వారా పాటలు, ప్రసంగాలు ప్రసారం చేయడంపై పూర్తి నిషేధం విధించబడింది. మతపరమైన విద్వేషాలనుప్రేరేపించేప్రసంగాలు, సంజ్ఞలు, చిత్రాలు లేదా ప్లకార్డుల ప్రదర్శనను ఖచ్చితంగానిషేధించడమైనది బాణసంచా కాల్చడం విజయ యాత్రలు నిర్వహించడం అనుమతించబడదు. మినహాయింపులు. ఓట్ల లెక్కింపు విధుల్లో ఉన్న ప్రభుత్వ అధికారులకు సిబ్బందికి మాత్రమే ఈ ఉత్తర్వుల నుండి మినహాయింపు ఉంటుంది. అమలు కాలం: ఈ నిబంధనలు ఫిబ్రవరి 13 ఉదయం 06:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయి. ఈ నిబంధనలను ఉల్లంఘించేవాళ్లపైచట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. శాంతియుత వాతావరణంలో ఓట్లలెక్కింపుప్రక్రియముగిసేలాప్రజలందరూసహకరించాలని కోరడమైనది.

## చేర్యాల మున్సిపాలిటీ పోలింగ్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్ధిపేట జిల్లా, ఫిబ్రవరి 11, మన వార్త ప్రతినిధి**

చేర్యాలమున్సిపాలిటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – పెద్దమ్మగడ్డ, పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల(కో ఎద్యుకేషన్) లోని పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ సరళిని



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. జిల్లాలో దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలలో 72 వార్డులలో 176 పోలింగ్ కేంద్రం లలో ఓటింగ్ సరళి సజావుగా జరుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లకు వచ్చి వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అక్కడక్కడ వైద్య శిబిరం, బిఎల్ఓ స్లిప్ పంపిణీ పోలింగ్ కేంద్రం లోపల ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే కేంద్రం బయటకు మార్చాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందజేయడంలో లోటు పాట్లు జరగకుండా నిన్నటి రోజు అక్కడక్కడ జరిగిన భోజన లోపాలు జరగకుండా చూసుకోవాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో 100 మీటర్ల వరకు వాహనాలను అనుమతి లేదనివృద్ధులనువికలాంగులను వీల్ చైర్ ద్వారా లోపలికి తీసుకురావాలని, ఫోన్ ఎవ్వరిని అనుమతి లేదని పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంటఏసిపివెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తహసిల్దార్ దిలీప్ కుమార్, తదితరులు ఉన్నారు.

## రామయంపేట మున్సిపాలిటీలో ఎన్నికలు పూర్తి, స్ట్రాంగ్ రూమ్ కు చేరుకున్న పోలింగ్ బాక్సులు



**రామాయంపేట ఫిబ్రవరి 11 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. 12 వార్డులకు సంబంధించి 24 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసిన అధికారులు పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో పోలింగ్ సామాగ్రిని తరలించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో పోలింగ్ బాక్స్ లను భద్రపరిచారు, రామాయపేట మున్సిపాలిటీలో 13095 మంది ఓటర్లు ఉండగా 11 100 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, గత మున్సిపల్ ఎన్నికలలో 86.12 శాతం పోలింగ్ కాగ నేడు జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 84.77 శాతం నమోదయింది, గత మున్సిపల్ ఎన్నికల కంటే ఈసారి జరిగిన మున్సిపల్ ఎన్నికలలో సుమారు రెండు శాతం ఓటింగ్ తగ్గింది, ఈనెల 13వ తేదీన నిర్వహించే ఓట్ల లెక్కింపులో అభ్యర్థుల గెలుపు ఓటములు తేలనుంది,

## నూతన ఓటర్లకు స్వాగతం పలుకుతూ దివ్యాంగులను వయోవృద్ధుల ఓటర్లను సన్మానించిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి జిల్లా మనవార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు 6 మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ పోచంపల్లి చౌటుప్పల్ మున్సిపాలిటీ



పరిధిలోని లింగారెడ్డిగూడెం , భువనగిరి బీచ్ మహల్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్లో , యాదగిరి గుట్ట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లి , ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ లలో ఏర్పాటుచేసిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు విశేష ఉత్సాహంతో పాల్గొని ఓటు హక్కు వినియోగించు కున్నారు. కేంద్రాల్లో పచ్చని మొక్కలు , పూల అలంకరణ , కొబ్బరి తోరణాలు , ప్లాస్టిక్ రహిత సామాగ్రి , పర్యావరణహిత అలంకరణతో ఓటర్లకు మైమరిపించే అనుభూతిని కల్పించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం జరుగు తుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలు , భద్రతా ఏర్పాట్లు , పోలింగ్ సిబ్బంది విధుల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. శాంతి యుతంగా , పారదర్శకంగా , ఎన్నికల నియమావళి ప్రకారం కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు , నీడ , ర్యాంపులు , వీల్‌చైర్‌లు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ , సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది సమయపాలనతో విధులు నిర్వహించాలని , ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు..



**సిద్ధిపేట జిల్లా, ఫిబ్రవరి 11, మన వార్త ప్రతినిధి**

సిద్ధిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా తొమ్మిది మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి తొమ్మిది మందికి రూ.92,000/- జరిమానా , ఒక వ్యక్తికి రెండు (02)రోజులు జైలు శిక్ష విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒక వ్యక్తికి రూ. 5,000- జరిమాన విధించారు. జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు మొహమ్మద్ నజీర్ ,వయసు 45 వృతి. కూలీ, నివాసం. సాజీద్ పుర, సిద్ధిపేట పట్టణం. రూ. 10,500- జరిమానా రెండు రోజులు జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడంజరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్లమద్యంసేవించివాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి5000- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఆశా వర్కర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 11 మన వార్త** :తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అల్వాల్ హెచ్‌సీలో ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కె. కోమలత మాట్లాడుతూ, జనవరి నెలకు కొంతమందికి మాత్రమే వేతనాలు చెల్లించి, మిగిలిన వారికి ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. వేతనాలు అడిగితే ప్రభుత్వం వద్ద నిధులు లేవని అధికారులు సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇతర ఖర్చులకు నిధులు కల్పిస్తున్నప్పటికీ, నెలకు 9,700 మాత్రమే పొందుతున్న ఆశా వర్కర్లకు వేతనాలు ఇవ్వడానికి డబ్బులు లేవని చెప్పడం విచారకరమని ప్రశ్నించారు. జిల్లాలో సుమారు 1200 మంది ఆశా వర్కర్లు పనిచేస్తుండగా, కొందరికి మాత్రమే వేతనాలు చెల్లించడం ఏ విధానం అని ప్రశ్నించారు. అదేవిధంగా, ఆన్లైన్ పనుల పేరుతో రోజుకు 50 నుండి 100 ఎంట్రీలు చేయాలని లక్ష్యాలు నిర్దేశిస్తూ అధికారుల నుండి ఒత్తిళ్లు, బెదిరింపులు వస్తున్నాయని తెలిపారు. అసలు ఆన్లైన్ పని ఆశా వర్కర్లది కాదని, వారు ఏఎన్ఎం అకౌంట్‌లో లాగిన్ అయి ఆన్‌లైన్ పనులు నిర్వహిస్తున్నారని చెప్పారు. టార్గెట్ పూర్తి చేయకపోతే దుర్భాషలాడుతూ, రాజీనామా చేయమని బెదిరించడం జరుగుతోందని ఆరోపించారు. సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి కె. ఉన్ని కృష్ణ ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఆశా వర్కర్లపై వేధింపులు వెంటనే ఆపకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రేపు జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు.

# దమ్మదీక్ష తో సత్య అన్వేషణ



**జహీరాబాద్, ఫిబ్రవరి 11 (మన వార్త):** ప్రతి మనిషి జీవితంలో కొంత కాలమైనా ధమ్మ దీక్ష తీసుకోవాలని 3వ ధమ్మయాత్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఫ్రా సంగ్సక్ కోవిడో (మాంక్) సూచించారు. స్వర్ణ భూమి నుండి బుద్ధ భూమి వరకు కొనసాగుతున్న 3 వ ధమ్మ యాత్ర బుధవారం ఉదయం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం బూచనెల్లి సారనాథ్ బుద్ధ విహార్ నుండి బౌద్ధ భిక్షువులు, స్థానికులతో ప్రారంభమై దారి మధ్యలో గల మహీంద్రా అండ్ మహీంద్రా విద్యాలయ కళా మందిరంలో కొంత సమయం విశ్రాంతి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ ఫ్రా సంగ్సక్ కోవిడో సందేశమిస్తూ, మహాత్మా గౌతమ బుద్ధుడు లోక కళ్యాణం కొరకు కృషి చేశాడని, అందులో భాగంగానే తథాగతుడు బౌద్ధ ధర్మాన్ని స్థాపించి, ప్రపంచ మానవాళికి జీవన మార్గం అయ్యాడని అన్నారు. బుద్ధుడు పుట్టిన ఈ బుద్ధ భూమికి తన జీవితానికి ఏదో తెలియని సంబంధం ఉందని, అందుకే భారత్ కు మళ్ళీ మళ్ళీ రావాలని ఉందన్నారు. కనీసం 15 రోజులైన ధమ్మ దీక్ష తీసుకుని శిక్షణ పొందాలని, ధమ్మ శిక్షణలో చివర్ ధరించడంతో మనసులో భావనలు మారుతాయని, అప్పుడే జీవిత సత్య మార్గం అవగతం కావడం మొదలవుతుందని బోధించారు. ప్రపంచ శాంతికి కొనసాగిస్తూ ఈ ధమ్మ యాత్రకు పూర్తి సహకారం అందిస్తున్న ధమ్మ ప్రచారకులు గగన్ మాలిక్ కు, స్థానిక బౌద్ధ ఉపశికా, ఉపాసకులకు, ఆయా సామాజిక సంఘాల నాయకులకు, స్థానిక ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ, సమతా సైనిక్ దళ్, బసవదళ్ సంఘం, ముస్లిం సంఘం నాయకులు, స్థానిక బౌద్ధం అభిమానులు పాల్గొన్నారు.

## దుబ్బాక మున్సిపాలిటీ పోలింగ్ సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 11, మన వార్త ప్రతినిధి**
దుబ్బాక మున్సిపాలిటీలోనీ టిటిడి కళ్యాణ మండపం దగ్గర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలోనీ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఓటింగ్ సరళి ముగిసిన తర్వాత స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతిదీ చెక్ చేసుకుని బ్యాలెట్ బాక్స్ లాక్ వేసి సీల్ వేసి ఏ ఒక్క మెటీరియల్ కూడా మర్చిపోకూడదు సూచించారు. జోనల్ రూట్ ఆఫీసర్ ద్వారా మీకు కేటాయించిన వాహనం పోలీస్ ఎస్కార్ట్ ద్వారానే రిసెప్షన్ సెంటర్ కి వెళ్ళాలని తెలిపారు. రిసెప్షన్ సెంటర్ లో అన్ని అరేంజ్మెంట్ లు చూసుకుని బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరికీ రాత్రి భోజన సదుపాయాల్లో ఎలాంటి లోటు రాకుండ చూసుకోవాలని అలాగే వాళ్ల వారి స్వగృహాలకు వెళ్లడానికి ఆయా రూట్ ల వళ్ళు గా బస్సు సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.



## రామయంపేట మున్సిపాలిటీలో ఎన్నికలు పూర్తి, రెండు చోట్ల స్వల్ప ఘర్షణ



**రామాయంపేట ఫిబ్రవరి 11 ( మన వార్త ప్రతినిధి)**రామాయంపేట మున్సిపాలిటీలో ఎన్నికలు ప్రశాంతంగా మీ సాయి రెండు చోట్ల చిదురు ముదురు ఘర్షణల మధ్య పోలింగ్ పూర్తయింది పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు మున్సిపల్ లోని 12 వార్డులకు గాను 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు మున్సిపల్ పట్టణంలోని 13095 మంది ఓటర్లు ఉండగా 11,100 మంది ఓటర్లు వినియోగించుకున్నారు, ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సను అధికారులు స్ట్రాంగ్ రూముకు తరలించారు, రామాయంపేట మున్సిపల్ ఎన్నికలలో 84.84% ఓటింగ్ శాతం నమోదయింది, ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు, రెండు వార్డులలో ఎలక్షన్ జరుగుతున్న సమయంలో సైతం డబ్బులు పంచుతున్నారని ఇరుపార్టీల మధ్య ఘర్షణ నెలకొంది. ఎట్టకేలకు ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో పూర్తయింది.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికలు..



**పెబ్బేరు. ఫిబ్రవరి 11 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినవి. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పెబ్బేరు పట్టణంలోని హరిజన వాడ, మార్కెట్ యార్డ్ లో కేటాయించిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సునీత రెడ్డి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావడంతో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలింగ్ జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సను సురక్షితంగా కౌంటింగ్ కేంద్రాలకు చేర్చేంతవరకు సిబ్బంది మరింత అప్రమత్తం విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పెబ్బేరు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు. ఆమె వెంట డీఎస్పీ వెంకటేశ్వర రావు, సిఐడి డిఎస్పి మనువార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, పెబ్బేర్ ఎస్సై యుగంధర్ రెడ్డి, 2వ ఎస్ఐ దివ్యా రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల జానపద కళాకారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**కల్వకుర్తి ఫిబ్రవరి 11. మనవార్త ప్రతినిధి**
తలకొండపల్లి మండల కేంద్రంలో తలకొండపల్లి మండల జానపద కళాకారుల నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జానపద కళాకారులు రేలారే ఫేమ్ శివ నాగులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రేలారే శివ నాగులు మాట్లాడుతూ కనుమరుగవుతున్న కలలను కళాకారులను వెలికి తీయాలని చెప్పారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు మీసాల చెన్నయ్య ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి యాదయ్య కోశాధికారి రెడ్డి మోని మల్లేష్ ప్రధాన కార్యదర్శి బైరపాక జంగయ్య కో ఆప్షన్ సభ్యులు, శివలింగం సలహాదారులు , విష్ణు ఈనాడు, మిడత చెన్నకేశవులు ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు దోమ మోహన్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పిఎసిఎస్ మాజీ చైర్మన్



**రామాయంపేట ఫిబ్రవరి 11 ( మన వార్త ప్రతినిధి)**రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ పట్టణంలోని 12వ వార్డులో మాజీ సొసైటీ చైర్మన్ బాదే చంద్రం తన కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సెలవుదినంగా భావిస్తూ ఇంటికే పరిమితం కాకుండా ఓటు హక్కు కలిగిన ప్రతి వ్యక్తి విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ఓటర్లను కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -11 (మన వార్త)**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, నెహ్రూనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరా నగర్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని, హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు. పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో మున్సిపాలిటీ ఎన్నికలు ముగిసాయి




**ఫిబ్రవరి 11, మన వార్త ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 104 వార్డులు ఉండగా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 35 వార్డులలో నిర్వహించిన ఎన్నికలలో భాగంగా బుధవారం రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతమైన వాతావరణంలో 82.93 శాతం పోలింగ్ కాగా 35 వార్డులు కలుపుకొని 44,240 ఓట్లు పోలయ్యాయి. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్లను కలుపుకొని 13,632 ఓట్లు పోలు కాగా , చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులను కలుపుకొని 27,216 ఓట్లు పోలు కాగా , మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులు , పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులు , యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులన కలుపుకొని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 350 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 1,32,711 మంది , జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్లో 202 , సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 51 ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా అదో కోలాహలం. పార్టీలలో రాజకీయ నేతలు , కేంద్రస్థాయిలో కార్యకర్తలు.. అందరూ కలిసి.. గెలుపే లక్ష్యంగా జోరుగా ప్రచారం సాగిస్తే..తీర్పు ఇచ్చేందుకు ఓటర్లు ముందుకొస్తారు. వారు వేసే ప్రతి ఓటు..ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లా 6 మున్సిపాలిటీ ఎన్నికల పండుగ అని అనుకోవచ్చు. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వం సెలవు కూడా ఇచ్చింది కాబట్టి..భారీగా పోలింగ్ నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు సాగింది. జిల్లాలో మొత్తం 6 మున్సిపాలిటీలలో పురపాలక సంఘం ఎన్నికలు జరిగాయి. ముఖ్యంగా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో మొత్తం 157 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారి భవిష్యత్తును తేల్చేందుకు........ వేల మంది ఓటర్లు రెడీ అయ్యారు. మోటార్ల ఎన్నికల సంఘం సూచించిన 18 రకాల గుర్తింపు పత్రాలలో ఏదైనా ఒకటి తమ వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఏ ఎన్నికల్లో గెలుపు ఎవరిది అనేది అత్యంత ఆసక్తికరం. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనను పూర్తి చేసుకుంది. అందువలన ఆ పార్టీకి ఇంకో మూడేళ్లు ఉన్న.. చివరి ఏడాది ఎన్నికల ఏడాదిలా ఉంటుంది. అందువల్ల ఇప్పుడు ఎన్నికల్లో వచ్చే తీర్పు అనుకూలంగా ఉంటే..ఆ పార్టీ.. నెక్స్ట్ 3 పాలనలో కొంత రిలాక్స్ గా ఉంటుంది. లేదంటే..టెన్షన్ తప్పదు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్..ప్రభుత్వ వ్యతిరేకతను తనవైపు తీసుకుని..నెక్స్ట్ ఎన్నికల్లో గెలవాలని ప్లాన్ చేస్తుంది. అందుకు మున్సిపల్ ఎన్నికల ద్వారా ప్రభుత్వానికి షాక్ ఇవ్వాలి అనుకుంటుంది. అణువ్యంగా బిజెపి..జోరు పెంచేలా కనిపిస్తుంది. కొన్నాళ్లుగా సైలెంట్ గా ఉన్న బిజెపి..నిన్న ఒక్కసారిగా జోరు పెంచింది. అయితే ఇన్నాళ్లు సైలెంట్ గా ఉండటం ఆ పార్టీకి కొంత మైనస్ లాగా కనిపిస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు గెలుపు తమదే అని ఆ పార్టీ ధీమాగా ఉంది. మరి ఓటర్లు తీర్పు ఎటు అనేది ఆసక్తికరంగా మారింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. ఈనెల 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది. అదే రోజు ఫలితాలు వెల్లడించే ప్లాన్ లో రేవంత్ సర్కార్ ఉంది. అయితే పోలింగ్ కేంద్రానికి విచ్చేస్తున్న ఓటర్లను ఆయా వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేసే అధికార పార్టీ , బిఆర్ఎస్ , బిజెపి , స్వతంత్ర అభ్యర్థులు మాకంటే మాకు మీ అమూల్యమైన ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తేదీ 9 ఫిబ్రవరి 2026 సోమవారం రోజు సాయంత్రం 5 గంటల వరకు పోటీ చేసే అభ్యర్థులు మైకులతో ప్రచారాలు ముగిసిపోవడంతో అక్కడికి తెరపడింది. మరుసటి రోజు తేదీ 10 ఫిబ్రవరి 2026 మంగళవారం రోజు పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్ల ఇండ్ల వద్దకు వెళ్లి ఓటర్లను డబ్బుతో కొనే ప్రయత్నం చేయగా...ఓటర్లు ఎవరిచ్చిన డబ్బులను వద్దు అనకుండా తీసుకుకోవడంతో ఎవరు కౌన్సిలర్ గా గెలుస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.



## అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో పూజా సామాగ్రి అమ్మకానికి టెండర్ ప్రకటన

**వేములవాడ ఫిబ్రవరి 11 ( మన వార్త ప్రతినిధి)**
అగ్రహారం ప్రసిద్ధ శ్రీ హనుమాన్ దేవాలయం పరిధిలో భక్తులకు అవసరమైన టెంకాయలు, దీక్ష సామాగ్రి, పూజా సామాగ్రి అమ్మకానికి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో టెండర్ ప్రకటన విడుదలైంది. 2026 సంవత్సరానికి సంబంధించి దేవాలయ ప్రాంగణంలో పూజా సామాగ్రి విక్రయ హక్కుల కోసం తేదీ. 13.02.2026 . ఉదయం 11 గంటలకు ఆసక్తి గల అర్హులైన వ్యక్తులు / వ్యాపారులు 7 లక్షల రూపాయలు డిపాజిట్ చేసి టెండర్లో పాల్గొనవచ్చని ఆలయ కమిటీ తెలిపింది. టెండర్కు సంబంధించిన దరఖాస్తులు దేవాలయ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, నిర్దిష్ట తేదీ లోగా పూర్తిస్థాయి టెండర్ను అత్యధిక ధర పలికిన వారికి కేటాయించనున్నట్లు, ఆలయ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆసక్తి గల వారు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆలయ ఈఓ ఒక ప్రకటనలో కోరారు.

# భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు



**వేములవాడ, ఫిబ్రవరి - 11 ( మన వార్త ప్రతినిధి )**
మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు సులభంగా దర్శనం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లు, భక్తుల ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలు, పార్కింగ్ సదుపాయాలు తదితర అంశాలను వారు పరిశీలించి, జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. వీఐపీ దర్శనాల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో ఆలయ ఈవో ఎల్. రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, ఈఈ రాజేష్, ఆర్అండ్బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సార్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.

# వెబ్ కాస్టింగ్ సెంటర్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి - 11 (మన వార్త)**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో ఈడీఎం శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**సిరిసిల్ల/వేములవాడ, ఫిబ్రవరి -11 (మన వార్త)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోని ఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి.. అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి వేతనం సేవకే బ్రహ్మ సమాజ్ వాలంటీర్ ప్రసన్న



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 11( మన వార్త (ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన వడ్ల సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో వెన్నుపూసకు దెబ్బ తగిలి మంచానికి పరిమితమయ్యాడు నెలనెల వైద్య ఖర్చులు కూడా భరించలేని పరిస్థితిని సానిక్ షా ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ శివ ద్వారా తెలుసుకున్న బ్రహ్మ సమాజ్ వాలంటీర్ ప్రసన్న తన తొలి వేతనంతో మందులు కొనుగోలు చేసి అందించేందుకు ముందుకు వచ్చారు బుధవారం చిన్న శంకరంపేట లోని సాయికుమార్కు మందులను ఆమె అందజేశారు, గొప్ప మానవత్వాన్ని చాటుకున్న బ్రహ్మసమాజ్ వాలంటీర్ ప్రసన్నను ఈ సందర్భంగా స్థానిక్ష ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివ, కళ్యాణ్, రాజు, అభినందించారు.

## ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**-అధ్యక్షుడిగా కల్లూరి రాజయ్య...**

**బెజ్జంకి, ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి )**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తిమ్మాయపల్లి గ్రామంలో బుధవారం ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా కల్లూరి రాజయ్య, ఉపాధ్యక్షుడిగా అవుశేర్ల హరీష్, కోశాధికారిగా దానవే ని పోచయ్య ని ఏన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఈ యొక్క పదవులను అప్పగించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ట్రాక్టర్ యూనియన్ సభ్యులకి అందుబాటులో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కొమరవెల్లి సుధాకర్ దంపతులు



**గజ్వేల్ ఫిబ్రవరి 11 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిసాయి 20 వ వార్డ్ లో తమ ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖ వ్యాపారవేత్త కొమరవెళ్ళి సుధాకర్ దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసే విధంగా కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు

## మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి):** ప్రశాంతంగా ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.వికలాంగులకు ప్రత్యేక వీల్ చైర్లు ఏర్పాటు చేశారు.ఉదయం 07 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్రం 05 గంటకు ముగిసింది. 79.81 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు ప్రకటించారు.30 వార్డులలో 34455 ఓటర్లు వుండగా 27,498 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.30 వార్డులలో 159 మంది అభ్యర్థులు పోటీలో వున్నారు.ఒక్కో వార్డుకు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.14 ప్రదేశాలలో 60 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బ్యాలెట్ బాక్సులను ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.ఫలితాలను ఈనెల 13 వ తేదీన వెల్లడించనున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నీరుడి స్వామి



**గజ్వేల్ ఫిబ్రవరి 11, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 1,వ వార్డు లో ఆ వార్డు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి మరియు యువ నాయకులు ఓటు హక్కు వినియోగించుకున్నారు

## సమ్మక్క-సారలమ్మ 2026 మహాజాతరలో రాధ టిఎంటి స్టీల్ చేసిన సేవలకు ఘన సన్మానం



**ములుగు ఫిబ్రవరి 10 మనవార్త**

శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర--2026 సందర్భంగా రాధ టిఎంటి స్టీల్ కంపెనీ చైర్మన్ సునీల్ సరాఫ్ ,సుమన్ సారఫ్, ఎమ్డి అక్షతు సరాఫ్ ఆదేశాల మేరకు కంపెనీ ప్రతినిధులు 9 రోజుల పాటు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరంగా లక్షలాది మంది భక్తులకు రాధ టిఎంటి రైనో 600 ం గంగిశెట్టి సత్యనారాయణ సిమెంట్ మర్చంట్ ములుగు ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గాను మంగళవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వేదికలో ములుగు జిల్లా ఎస్పి, డిఎస్పి,జిల్లా పోలీస్ అధికారులు రాధ టిఎంటి సంస్థ సేల్స్ ఎగ్జిక్యూటివ్ అఫిసర్ మోదుగు వెంకటేష్ ను ఘనంగా సత్కరించి అభినందనలు అభినందనలు తెలిపారు.మహాజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తాగునీటి కొరత లేకుండా రాధ టిఎంటి సంస్థ బాధ్యతాయుతంగా చేపట్టిన సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పి, డిఎస్పి,జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారు.సామాజిక సేవలో భాగంగా రాధ టిఎంటి సంస్థ అందిస్తున్న సహకారం ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాధ టిఎంటి ప్రతినిధులు తమ సేవలను గుర్తించి సన్మానం చేసిన ములుగు జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా భక్తుల సేవలో ముందుండి పనిచేస్తామని వారు తెలిపారు.వారి యొక్క రాధ టీఎంటి రైనో 600 ం స్టీల్ దేశ వ్యాప్తంగా వినియోగిస్తున్నారని సమ్మక్క, సారాలమ్మ వనదేవతల ఆశీస్సులు ఎల్లవేళలా కంపెనీ కి ఉండాలని,అలాగే రాధ టీఎంటి రైనో 600ం స్టీల్ ను ప్రజలు మరింత ఆదరించాలని కోరుకున్నారు.

## శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి సింగిరెడ్డి పద్మారెడ్డి విరాళం

**-ఆలయ చైర్మన్ బొబ్బల బొబ్బల లక్ష్మారెడ్డికి 2,16000/-రూ. చెక్కు అందజేత...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 11, మనవార్త.**

జీహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ పరిధిలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా



బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆలయ నిర్మాణానికి 2,16000/-రూపాయల చెక్కును బొబ్బల లక్ష్మారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ బోడుప్పల్లో పురాతనమైన శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయపున నిర్మాణంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమని, ప్రజలందరికీ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అనంతరం బొబ్బల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతల సహకారం మరువలేనిదని 2,16000/-విరాళం అందజేసిన సింగర్ రెడ్డి పద్మారెడ్డి కి ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగళ్ళ యాదగిరి, కొత్త కిరణ్ గౌడ్, బాల్ రెడ్డి, సత్యమూర్తి ప్రభాకర్ రెడ్డి, కీర్తన్ రెడ్డి, శ్రీహరి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలిన



**గజ్వేల్ ఫిబ్రవరి 11 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో మహతి విద్యనికేతన్ హై స్కూల్, బి ఎం ఆర్ డిగ్రీ కళాశాల,మైనారిటీ వెల్ఫేర్ కంప్యూటర్ సెంటర్ మరియు సెట్విన్ శిక్షణ సంస్థ, ప్రాథమిక పాఠశాల హరిజనవాడ లోనీ పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.జిల్లాలో దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలలో 72 వార్డులలో 176 పోలింగ్ కేంద్రం లలో ఓటింగ్ సరళి ప్రశాంత వాతావరణం సజావుగా సాగుతుందని తెలిపారు.సాయంత్రం 5 లోపల పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకునే అనుమతి కల్పించాలని 5 దాటక గేట్ లు మూసివేయాలని తెలిపారు.ఓటింగ్ సరళి ముగిసిన తర్వాత స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ప్రతిదీ చెక్ చేసుకుని బ్యాలెట్ బాక్స్ లాక్ వేసి సీల్ వేసి రూట్ ఆఫీసర్ ద్వారా పోలీస్ ఎస్కార్ట్ ద్వారానే రిసెప్షన్ సెంటర్ కి వెళ్ళాలని తెలిపారు.రిసెప్షన్ సెంటర్ లో అన్ని అరేంజ్మెంట్ లు చూసుకుని బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరికీ రాత్రి భోజన సదుపాయాల్లో ఎలాంటి లోటు రాకుండ చూసుకోవాలని అలాగే వారు వారి స్వగృహాలకు వెళ్లడానికి ఆయా రూట్ ల వారిగా బస్సు సౌకర్యం అందించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, తహసిల్దార్ శ్రావణ్, పోలీస్ తదితరులు ఉన్నారు.

# లండన్ నుంచి వచ్చి ఓటేసిన యువతి..




**జమ్మికుంట, ఫిబ్రవరి 11( మన వార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్రంలో జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని, 20వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన కొక్కుల శ్రీలత కేదారీశ్వర్ గెలుపు కోసం ఆమె ఏకైక కుమార్తె లండన్ నుంచి తరలివచ్చారు. సుంకేనపల్లి మాధురి (కొక్కుల మాధురి) లండన్‌లో స్థిరపడినప్పటికీ, తన తల్లికి మద్దతుగా నిలిచేందుకు మరియు తన ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏకంగా ఖండాంతరాలు దాటి స్వగ్రామానికి చేరుకున్నారు. కేవలం తాను రావడమే కాకుండా, తన ఎనిమిది నెలల పసికందు నిత్యశ్రీ ని సైతం వెంటబెట్టుకుని రావడం అక్కడి ఓటర్లను విశేషంగా ఆకర్షించింది. తన తల్లిపై ఉన్న ప్రేమాభిమానాలతో పాటు, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను చాటిచెప్పేలా మాధురి తీసుకున్న ఈ నిర్ణయం స్థానికంగా చర్చనీయాంశమైంది. మాతృమూర్తికి అండగా నిలుస్తూ ఆమె చేసిన ప్రచారం వార్డులో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## స్వర్ణగిరిలో మూడో రోజు స్వర్ణగిరిశుడి బ్రహ్మోత్సవాలు...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో మూడు రోజు బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వర్ణగిరి క్షేత్రాన్ని దగదగా మెరిసే విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలతో అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం రోజు ఆలయ మాడవీధులలో వందలాది భక్తుల భుజాలపై ఊరేగిన వెంకటేశ్వరుడు. నేడు దేవాలయానికి ఎంబార్ రామానుజ జీయర్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భారతదేశం లోనే ఎక్కడా లేని విధంగా స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో కొలువుదీరి ఉన్న జల నారాయణుడికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతులను సమర్పించారు. యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థాన బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం కల్పవృక్ష వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడుని చూడడానికి భక్తులు వేల సంఖ్యలో హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న దివ్యానుభూతిని పొందారు. స్వామివారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ , గోపికృష్ణలు , జిఎం శ్రీనివాస్ , ఈవో అమర్నాథ్ , సి పి ఆర్ ఓ సాయిబాబాలు తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మురికి కాలువను జెసిబి తో శుభ్రం చేయించిన సర్పంచ్



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11:**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్ లోని ఇండ్లలో ప్రధాన మురికి కాలువ లో చాలా కాలంగా దుర్వాసన వెదజల్లుతుందని కాలనీవాసులు స్థానిక సర్పంచ్ ఎలగందుల నరసయ్య, దృష్టికి తెచ్చారు, వెంటనే స్పందించిన సర్పంచ్ నరసయ్య, జెసిపి సహాయంతో మూసుకుపోయిన పెద్ద మురికి కాలువను చిన్న మోరీలను శుభ్రం చేయించారు,దీంతో దుర్గంధం తొలగిపోయిందని కాలనీవాసులు సర్పంచ్ ఎలగందుల నరసింహులుకు ఉప సర్పంచ్ పందారపు బాలిరెడ్డి,కి పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,,

# ముగిసిన మున్సిపల్ పోలింగ్..

## అభ్యర్థుల అదృష్టం ఓటు రూపంలో బ్యాలెట్ బాక్కుల్లో నిక్షిప్తం



తెలంగాణలో మున్సిపల్ పోలింగ్ ముంగిసింది. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించి 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటలతో ముగిసింది. 5 గంటలలోపు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. పోలింగ్ సరణి తొలుత ప్రశాంతంగా ప్రారంభమైనప్పటికీ పోలింగ్ ముగిసే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు నమోదయ్యాయి. ప్రధాన పార్టీల మధ్య వాగ్వాదాలు, ఘర్షణలు చోటు చేసుకున్నాయి. పలు చోట్ల రాజకీయ పార్టీ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడైనా అదుపుతప్పే పరిస్థితులు ఉంటే వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితులను అదుపులోకి తీసుకురావడంతో పోలింగ్ ప్రక్రియ అంతా సజావుగా జరిగిపోయింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లు ఈ నెల 13న లెక్కించనున్నారు. బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవిష్యత్:మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో తమ జెండా ఎగరేసేందుకు ప్రధాన పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ప్రచార పర్వాన్ని సాగించాయి. ప్రత్యర్థులపై మాటల తూటాలు వదులుతు రాజకీయాన్ని రక్తికట్టించాయి. వాదనలు, సవాళ్లతో మొదలైన ప్రచార విలువలకు తిలోదకాలు దిద్దుతూ తిట్లపురాణాల వరకు చేరుకుంది. పార్టీల వ్యూహాలు, హామీలు, ప్రచార సరళిని అంతా గమనించిన ఓటర్లు పార్టీల భవిష్యత్ ను, అభ్యర్థుల అదృష్టాన్ని ఓటు రూపంలో బ్యాలెట్ బాక్కుల్లో నిక్షిప్తం చేశారు. ఓటర్లు ఎవరికి పట్టం కట్టారో ఎల్లుండి తేలనుంది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2582 వార్డులకు గాను 12 వార్డులు ఏకగ్రీవం కాగా ఒక చోట వాయిదా పడింది. దీంతో ఇవాళ 2569 వార్డులకు పోలింగ్ నిర్వహించారు. ఇక 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించిన 414 వార్డుల్లో 2 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 412 వార్డులకు పోలింగ్ నిర్వహించారు.

# ముందస్తు గుర్తింపే ప్రాణ రక్షణ



**డెస్క్,** మహిళల్లో పెరుగుతున్న ఆందోళనకర వ్యాధి రొమ్ము క్యాన్సర్ నేటి కాలంలో మహిళల్లో ఎక్కువగా కనిపిస్తున్న వ్యాధులలో ఒకటిగా వైద్య నిపుణులు చెబుతున్నారు. పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. జీవనశైలి మార్పులు, ఆలస్యంగా పెళ్లి, హార్మోన్ మార్పులు, కుటుంబ చరిత్ర వంటి అంశాలు ప్రమాదాన్ని పెంచే కారకాలుగా భావిస్తున్నారని చెబుతున్నారు. అయితే తొందరగా గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసే అవకాశం ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రారంభ లక్షణాలు గుర్తించడం అత్యంత ముఖ్యం రొమ్ములో గడ్డలా అనిపించడం, చర్మంలో మార్పులు కనిపించడం, నొప్పి లేకుండానే గట్టిగా ఉండే భాగం ఏర్పడడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నిప్పుల నుండి అసాధారణ స్రావం రావడం, రొమ్ము ఆకారంలో మార్పు రావడం కూడా హెచ్చరికలుగా భావించాలని సూచిస్తున్నారు. ప్రతి మహిళ నెలకు ఒకసారి స్వీయ పరీక్ష చేసుకోవడం అలవాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.– మామోగ్రఫీ పరీక్షతో ముందస్తు గుర్తింపు 40 సంవత్సరాలు దాటిన మహిళలు వైద్యుల సలహా మేరకు మామోగ్రఫీ పరీక్ష చేయించుకోవడం చాలా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. కుటుంబంలో రొమ్ము క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. తొలిదశలో గుర్తిస్తే శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సలతో మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొంటున్నారు. అవగాహన, ధైర్యమే ప్రధాన ఆయుధాలు రొమ్ము క్యాన్సర్‌పై భయం కంటే అవగాహన ముఖ్యం అని వైద్యులు చెబుతున్నారు. సరైన ఆహారం, వ్యాయామం, బరువు నియంత్రణ, ధూమపానం నివారణ వంటి జీవనశైలి మార్పులు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని సూచిస్తున్నారు. ముఖ్యంగా లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముందస్తు గుర్తింపు, సమయానికి చికిత్సే రొమ్ము క్యాన్సర్‌పై విజయానికి కీలకమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# తోటకూర రక్తవర్ధక ఆకుకూర, ఆరోగ్యానికి సహజ బలం



**డెస్క్,** తోటకూర తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా లభించే, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే ఆకుకూరగా గుర్తింపు పొందింది. పప్పుతో, వేపుడుగా, కూరగా, చారుగా ఇలా అనేక రూపాల్లో వండుకునే ఈ కూర రుచితో పాటు పోషక విలువలతో కూడినదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వెనుక భాగంలోనే పెంచుకునే సంప్రదాయం ఉండేదని పెద్దలు గుర్తుచేస్తున్నారు. ఐరన్ సమృద్ధిగా -- రక్తహీనతకు ఉపశమనం తోటకూరలో ఐరన్ అధికంగా ఉండటంతో రక్తహీనత సమస్య తగ్గించడంలో ఇది సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు తోటకూరను క్రమం తప్పకుండా తీసుకుంటే హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడతాయని సూచిస్తున్నారు. అలాగే ఇందులో విటమిన్--ఏ, విటమిన్--సి ఉండటంతో కంటి చూపు, రోగనిరోధక శక్తి మెరుగవుతాయని చెబుతున్నారు.– జీర్ణక్రియ, ఎముకల బలానికి తోడ్పాటు తోటకూరలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ సక్రమంగా సాగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. మలబద్ధకం సమస్య తగ్గడంలో ఇది ఉపకరిస్తుందని చెబుతున్నారు. అలాగే కాల్షియం వంటి ఖనిజాలు ఉండటంతో ఎముకల బలానికి కూడా తోడ్పడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లల ఎదుగుదలలో తోటకూర పాత్ర ముఖ్యమని నిపుణుల అభిప్రాయం. సరైన విధంగా వండితేనే పూర్తి లాభం తోటకూరను బాగా కడిగి, తక్కువ సమయంలో వండితే పోషకాలు నిల్వ ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. అతిగా మరిగించడం వల్ల పోషకాలు తగ్గే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వారానికి రెండు నుంచి మూడు సార్లు తోటకూరను ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి అవసరమైన అనేక పోషకాలు సహజంగానే లభిస్తాయని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తాత మనుమడు బంధం అనుభవం, అమాయకత్వం కలిసే అనుబంధం



**డెస్క్,** తరం మధ్య ప్రేమకు ప్రతీక తాత--మనుమడు బంధం కుటుంబంలో ఎంతో ప్రత్యేకమైన అనుబంధంగా భావించబడుతుంది. తాత అనుభవాల నిధి అయితే, మనుమడు అమాయకత్వానికి ప్రతీకగా ఉంటాడని సామాజిక నిపుణులు చెబుతున్నారు. ఈ ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ, అర్థం చేసుకునే స్వభావం కుటుంబ బంధాలను మరింత బలపరుస్తుందని పేర్కొంటున్నారు. తాత ఒడిలో కూర్చుని కథలు వినే మనుమడు బాల్యం ఎంతో మధురంగా మారుతుందని పెద్దలు గుర్తుచేస్తున్నారు. జ్ఞానం, విలువల పాఠశాల తాతలు జీవిత అనుభవాల ద్వారా నేర్చుకున్న విలువలను మనుమళ్లకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని విద్యావేత్తలు చెబుతున్నారు. నీతి, ధైర్యం, ఓర్పు, కష్టపడి పనిచేయడం వంటి గుణాలు కథల రూపంలో, సంభాషణల ద్వారా సహజంగానే పిల్లలకు అలవడతాయని పేర్కొంటున్నారు. పాఠ్యపుస్తకాల్లో లేని అనుభవ జ్ఞానం తాతల ద్వారా మనుమళ్లకు అందుతుందని నిపుణుల అభిప్రాయం.– మనసుకు భరోసా, భావోద్వేగ బలం తాతతో గడిపే సమయం మనుమడికి మానసికంగా భరోసా కలిగిస్తుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. తల్లిదండ్రులు బిజీగా ఉన్నప్పటికీ, తాతతో మాట్లాడే అవకాశం పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని పేర్కొంటున్నారు. అలాగే మనుమడితో ఆడుకోవడం, మాట్లాడడం తాతలకు కూడా మానసిక ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుందని సూచిస్తున్నారు. కాలంతో మారుతున్న బంధం నేటి డిజిటల్ యుగంలో కుటుంబాలు చిన్నవవుతుండటంతో తాత--మనుమడు బంధం కొంతమేర దూరమవుతున్నదని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఈ అనుబంధాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. రోజుకు కొద్దిసేపైనా కలిసి గడపడం, సంభాషణ కొనసాగించడం ద్వారా ఈ బంధం మరింత బలపడుతుందని పేర్కొంటున్నారు. తాత--మనుమడు అనుబంధం కేవలం కుటుంబ సంబంధం మాత్రమే కాదు; అది తరాల మధ్య విలువలను కలిపే సజీవ వంతెనగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఎట్టకేలకు తగ్గిన గోల్డ్ ధర..




**హైదరాబాద్** దేశీయ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి పెరుగుదల దిశగా కదులుతున్నాయి. వరుసగా మూడో రోజు కూడా పసిడి ధరలు ఎగబాకడంతో కొనుగోలుదారుల్లో ఆందోళన నెలకొంది. ఇటీవల స్వల్పంగా తగ్గి ఊరట కల్పించిన బంగారం ధరలు, ఇప్పుడు మళ్లీ పెరగడం గమనార్హం. ఈ మూడు రోజుల్లోనే తులం బంగారం ధర దాదాపు రూ.5 వేల వరకు పెరగడం మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గినా, దేశీయంగా మాత్రం పెరుగుదల కొనసాగుతోంది. గ్లోబల్ మార్కెట్లలో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితులు, పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకోవడం వంటి కారణాలతో డిమాండ్ పెరిగి ధరలపై ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు వివాహాల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం కొనుగోళ్లు పెరిగే అవకాశముండటంతో ధరలు మరింత ఎగసే పరిస్థితి కనిపిస్తోంది.ఫిబ్రవరి 11 ఉదయం నాటికి హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.800 పెరిగి తులం రూ.1,45,550కు చేరింది. అలాగే 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.870 పెరిగి రూ.1,58,780 వద్ద ట్రేడవుతోంది. వరుస పెరుగుదలతో బంగారం ధరలు మళ్లీ ఆల్‌టైమ్ హై స్థాయికి చేరువవుతున్నాయి.ఇక వెండి ధరలో మాత్రం మార్పులు కనిపించలేదు. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.3 లక్షల వద్ద స్థిరంగా ఉంది. అంతర్జాతీయంగా వెండి ధరలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో, రానున్న రోజుల్లో దేశీయ మార్కెట్లో కూడా వెండి ధరలు తగ్గే అవకాశముందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.గమనిక: బులియన్ మార్కెట్ ధరలు రోజంతా మారుతూ ఉంటాయి. కొనుగోలు చేసే ముందు స్థానికంగా తాజా ధరలు తెలుసుకోవడం మంచిది.

## అమల్లోకి కొత్త ఆధార్ నిబంధనలు కీలక మార్పులు ఇవే




**న్యూఢిల్లీ** దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఉపయోగిస్తున్న ఆధార్ కార్డు నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఆధార్ వినియోగాన్ని మరింత సురక్షితంగా, సులభంగా మార్చే లక్ష్యంతో ప్రత్యేక గుర్తింపు ప్రాధికార సంస్థ పలు కొత్త నియమాలను అమల్లోకి తీసుకువచ్చింది. ఆధార్‌ను తరచుగా ఉపయోగించే వారు ఈ మార్పులపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.బయోమెట్రిక్ వివరాల నవీకరణ తప్పనిసరి గత పది సంవత్సరాలుగా వేలిముద్రలు, కంటి గుర్తింపు వివరాలను నవీకరించని వారు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. పాత బయోమెట్రిక్ వివరాలు సరిపోక ధృవీకరణలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే 15 సంవత్సరాలు పూర్తైన పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు మళ్లీ నమోదు చేయించడం అవసరం.ముఖ గుర్తింపు విధానం విస్తరణ ఇప్పటివరకు వేలిముద్రలు, కంటి గుర్తింపుపై ఆధారపడిన ధృవీకరణ విధానానికి తోడు ముఖ గుర్తింపు విధానాన్ని విస్తరించారు. ముఖ్యంగా వృద్ధులు, శారీరక శ్రమ చేసే కార్మికులకు ధృవీకరణలో ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు ఈ మార్పు తీసుకువచ్చారు. దీంతో ఆధార్ ధృవీకరణ ప్రక్రియ మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది.మొబైల్, చిరునామా మార్పులు సులువు కొత్త ఆధార్ అనువర్తనం ద్వారా మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను సులభంగా మార్చుకునే అవకాశం కల్పించారు. ఇక ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. ఇంటి వద్ద నుంచే వివరాలు నవీకరించుకునే విధంగా మార్పులు చేశారు. కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను ఒకేచోట నిర్వహించే సౌకర్యం కూడా అందుబాటులోకి వచ్చింది.ఆధార్ సేవలను మరింత సురక్షితంగా, సాంకేతికంగా మెరుగుపరచడమే ఈ మార్పుల లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రజలు తమ ఆధార్ వివరాలను సమయానికి నవీకరించుకుంటే భవిష్యత్తులో ధృవీకరణ సమస్యలు తగ్గుతాయని సూచిస్తున్నారు.

## భారత మార్కెట్లోకి రానున్న 5 విద్యుత్ కార్లు ఒక్కసారి ఛార్జ్‌తో 543 కి.మీ ప్రయాణం




**న్యూఢిల్లీ** దేశీయ వాహన రంగంలో విద్యుత్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతోంది. ఇంధన ధరలు పెరుగుతుండటం, పర్యావరణానికి అనుకూలమైన వాహనాలపై ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల కార్ల తయారీ సంస్థలు కొత్త విద్యుత్ కార్లను వరుసగా మార్కెట్లోకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాయి. త్వరలో విడుదల కానున్న ఐదు విద్యుత్ కార్లు మంచి ప్రయాణ దూరం, ఆధునిక సౌకర్యాలతో వినియోగదారులను ఆకట్టుకోనున్నాయి.మారుతి సుజుకి సంస్థ తన తొలి విద్యుత్ కారుగా ఈ విటారాను 2026లో విడుదల చేయనుంది. రెండు రకాల బ్యాటరీ సామర్థ్యాలతో రానున్న ఈ కారు ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్టంగా 543 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని సంస్థ పేర్కొంది. భద్రతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి రూపొందిస్తున్నారు.టాటా సంస్థ పంచ్ విద్యుత్ కారు నవీకరించిన రూపాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేయనుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో రానున్న ఈ చిన్న ఎస్‌యూవీ ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 265 కిలోమీటర్ల నుంచి 365 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని సమాచారం.టాటా సియెర్రా కూడా పూర్తిగా విద్యుత్ రూపంలో తిరిగి రానుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో వచ్చే ఈ కారు అన్ని చక్రాలకు శక్తి అందించే విధానంతో రూపొందించబడుతోంది. లోపలి భాగంలో ఆధునిక సాంకేతిక సౌకర్యాలు ఉండనున్నాయి.టయోటా అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కూడా త్వరలో మార్కెట్లోకి రానుంది. రెండు బ్యాటరీ ఎంపికలతో వచ్చే ఈ కారు గరిష్టంగా 543 కిలోమీటర్ల వరకు ప్రయాణించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. రెండు విధాల డ్రైవ్ ఎంపికలతో వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది.కియా సంస్థ కూడా సైరోస్ వాహనానికి విద్యుత్ రూపాన్ని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. నగర వినియోగానికి అనుకూలంగా రూపొందించే ఈ కారు మధ్యస్థ బ్యాటరీ సామర్థ్యంతో రానుంది.మొత్తం మీద, రాబోయే ఈ కొత్త విద్యుత్ కార్లతో దేశీయ మార్కెట్లో పోటీ మరింత పెరిగే అవకాశం ఉంది. తక్కువ నిర్వహణ ఖర్చు, ఎక్కువ ప్రయాణ దూరం కారణంగా విద్యుత్ వాహనాలపై ప్రజల ఆసక్తి మరింత పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వినియోగదారుల భద్రతకు ఎయిర్‌టెల్ కొత్త సౌకర్యం




**హైదరాబాద్** డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో బ్యాంకింగ్ మోసాలు కూడా అధికమవుతున్నాయి. ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల ద్వారా అమాయకులను మోసం చేసి వారి ఖాతాల్లోని డబ్బును కాజేసే ఘటనలు తరచూ వెలుగుచూస్తున్నాయి. ముఖ్యంగా ఒకసారి వినియోగించే సంకేత సంఖ్యను చెప్పాలని, ఖాతా వివరాలను నవీకరించాలంటూ వచ్చే కాల్స్ కారణంగా అనేక మంది నష్టపోతున్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వినియోగదారుల భద్రత కోసం ఎయిర్‌టెల్ సంస్థ కొత్త సాంకేతిక సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. ఈ సౌకర్యం ద్వారా మోసపూరిత కాల్స్ వచ్చిన వెంటనే గుర్తించి వినియోగదారులను ముందుగానే అప్రమత్తం చేస్తుంది. అనుమానాస్పద కాల్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక అందుతుంది.మోసగాళ్లు “మీ ఖాతా నిలిపివేయబడుతుంది”, “డబ్బు తిరిగి ఇవ్వాలి”, “ఖాతా వివరాలు పూర్తి చేయాలి” అంటూ భయపెట్టి సంకేత సంఖ్యలు తెలుసుకుని ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ తరహా మోసాలను అడ్డుకోవడంలో ఈ సాంకేతిక సౌకర్యం కీలకంగా మారనుందని సంస్థ పేర్కొంది.నెట్‌వర్క్ స్థాయిలో పనిచేసే ఈ వ్యవస్థ ద్వారా వినియోగదారులు ముందుగానే అప్రమత్తమై మోసగాళ్ల బారిన పడకుండా ఉండే అవకాశం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వైరల్ ప్రోటోకాల్ ప్రచారంపై అల్లు అర్జున్ టీమ్ ఆగ్రహం



**హైదరాబాద్,** టాలీవుడ్ ప్రముఖ నటుడు, పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌కు సంబంధించిన ఓ వైరల్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చనీయాంశమైంది. నటుడిని కలవాలంటే 42 కఠిన నిబంధనలు పాటించాల్సి ఉంటుందని పేర్కొంటూ వచ్చిన ప్రచారం నెట్టింట కలకలం రేపింది. ఈ వివాదంపై తాజాగా అల్లు అర్జున్ టీమ్ అధికారిక ప్రకటన విడుదల చేసి ఆరోపణలను ఖండించింది. 'గంగోత్రి' సినిమాతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన అల్లు అర్జున్, తన కృషి, పట్టుదలతో టాలీవుడ్‌లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఆరంభంలో లుక్‌పై విమర్శలు ఎదుర్కొన్నప్పటికీ, తర్వాతి చిత్రాలతో నటుడిగా, డ్యాన్సర్‌గా తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా 'పుష్ప' సిరీస్‌తో దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు పొందారు. అభిమానులతో సన్నిహితంగా మెలగడం, వినయంతో ఉండడం ఆయన వ్యక్తిత్వంలో ప్రధాన లక్షణాలుగా అభిమానులు చెబుతుంటారు. ఇలాంటి నేపథ్యంలో ఇటీవల సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అయింది. అందులో అల్లు అర్జున్‌ను కలవడానికి 42 ప్రత్యేక నిబంధనలు అమలులో ఉన్నట్లు ప్రచారం జరిగింది. మీడియా ప్రతినిధులు, కార్పొరేట్ అధికారుల కోసం రూపొందించిన ప్రోటోకాల్‌లో "కళ్లలోకి నేరుగా చూడకూడదు, షేక్‌హ్యాండ్ చేయకూడదు, అనుమతి లేకుండా మాట్లాడకూడదు, మధ్యలో కదలకూడదు" వంటి నియమాలు ఉన్నట్లు వీడియోలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాయల్ ఎన్‌ఫీల్డ్ మాజీ బ్రాండ్ స్ట్రాటజిస్ట్ కావేరి బారువా ఒక పాడ్‌కాస్ట్‌లో చేసిన వ్యాఖ్యల ఆధారంగా వైరల్ అయ్యాయి. వీడియో బయటకు వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వెల్లువెత్తాయి. కొందరు నెటిజన్లు విమర్శలు చేయగా, మరికొందరు ట్రోలింగ్‌కు దిగారు. అదే సమయంలో అల్లు అర్జున్ అభిమానులు ఈ ప్రచారాన్ని ఖండిస్తూ తమ హీరో వ్యక్తిత్వానికి విరుద్ధమని పేర్కొన్నారు. వివాదం ముదరడంతో అల్లు అర్జున్ టీమ్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అందులో ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమని స్పష్టం చేశారు. "అల్లు అర్జున్ ఎప్పుడూ అందరితో గౌరవప్రదంగా, హుందాగా ప్రవర్తిస్తారు. ఆయన వ్యక్తిత్వానికి విరుద్ధంగా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ధృవీకరించని సమాచారాన్ని ప్రచారం చేయవద్దు" అని పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం కేసు వేయడానికి తమ లీగల్ టీమ్ సిద్ధంగా ఉందని కూడా వెల్లడించారు. ఈ ప్రకటనతో వివాదం ఎంతవరకు చల్లారుతుందో చూడాలి. అయితే సినిమాల వల్ల కాకుండా సోషల్ మీడియాలో వైరల్ అయిన ఒక వీడియో కారణంగా అల్లు అర్జున్ వార్తల్లో నిలవడం ప్రస్తుతం టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## టీ20 ప్రపంచకప్‌లో టీమిండియాకు ఎదురుదెబ్బ..



**ఢిల్లీ,** టీ20 ప్రపంచకప్‌లో భాగంగా గురువారం నమీబియాతో జరగనున్న మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ పొట్టలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆసుపత్రిలో చేరడంతో, ఈ మ్యాచ్‌కు అతడు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కడుపు నొప్పితో బాధపడుతున్న అభిషేక్‌ను సోమవారం ఢిల్లీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా, మంగళవారం అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ప్రాక్టీస్ సెషన్‌కు కూడా హాజరు కాలేదు. అభిషేక్ శర్మ ఆరోగ్య పరిస్థితిపై జట్టు సహాయక కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో స్పందిస్తూ, అతడు పొట్టలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్లు వెల్లడించారు. వైద్య పరీక్షల నివేదికలు వచ్చిన తర్వాతే నమీబియాతో మ్యాచ్‌లో అతడి లభ్యతపై తుది నిర్ణయం తీసుకుంటామని జట్టు యాజమాన్యం తెలిపింది. యూఎస్ఏతో జరిగిన తొలి మ్యాచ్‌లోనే జ్వరంతో బాధపడుతూ బరిలోకి దిగిన అభిషేక్ డకౌట్ అయ్యాడు. అనంతరం ఫీల్డింగ్‌కు కూడా రాలేదు. ఇక ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో, ఫిబ్రవరి 18న నెదర్లాండ్స్‌తో కీలక మ్యాచ్‌లు ఉండటంతో, అతడి విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా విశ్రాంతినివ్వాలనే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉన్నట్లు సమాచారం. అభిషేక్ గైర్హాజరీతో ఓపెనర్‌గా సంజూ శాంసన్‌కు అవకాశం దక్కే అవకాశాలు ఉన్నాయి. మంగళవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఇషాన్ కిషన్‌తో కలిసి సంజూ ఎక్కువ సమయం బ్యాటింగ్ చేయడం గమనార్హం. బుధవారం సాయంత్రం జరిగే చివరి ప్రాక్టీస్ తర్వాత తుది జట్టుపై స్పష్టత రానుంది.

## రమేష్ బాబు వారసుల ఎంట్రీపై పెరుగుతున్న ఆసక్తి...





**హైదరాబాద్,** సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో నటిస్తున్న విషయం తెలిసిందే. 'వారణాసి' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచగా, మహేష్ బాబు లుక్, రాజమౌళి మేకింగ్ స్టైల్‌పై సినీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మహేష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు రమేష్ బాబు వారసుల సినీ ఎంట్రీపై ఆసక్తి పెరుగుతోంది. ఆయన కుమారుడు జయకృష్ణ హీరోగా పరిచయం కావడానికి సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కనున్న 'శ్రీనివాస మంగాపురం' అనే చిత్రంలో ఆయన నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే కథా చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. కృష్ణ కుటుంబం నుంచి మరో హీరో రావడం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇదే సమయంలో రమేష్ బాబు కుమార్తె భారతి ఘట్టమనేని పేరు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమెకు సినిమాలపై ఆసక్తి ఉందా లేదా అన్నది స్పష్టంగా తెలియకపోయినా, ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆమె ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. హీరోయిన్‌లా కనిపిస్తోందని, భవిష్యత్తులో ఇండస్ట్రీలోకి వస్తే మంచి అవకాశాలు ఉంటాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం చదువుల్లో బిజీగా ఉన్న భారతి, భవిష్యత్తులో సినీ రంగాన్ని ఎంచుకుంటుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. కృష్ణ కుటుంబం నుంచి ఇప్పటికే మహేష్ బాబు టాలీవుడ్‌లో సూపర్ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోగా, ఇప్పుడు తదుపరి తరం కూడా ఇండస్ట్రీలోకి అడుగుపెడుతుందా అన్న చర్చలు జోరందుకున్నాయి. అధికారిక ప్రకటన వచ్చే వరకు ఇవన్నీ ఊహాగానాలుగానే ఉన్నప్పటికీ, అభిమానుల్లో మాత్రం ఆసక్తి రోజురోజుకు పెరుగుతోంది.

## భారత్ పాక్ మ్యాచ్ ఎఫెక్ట్ కొలంబోకు

### విమాన టిక్కెట్లు మూడింతలు




**కొలంబో,** టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఈ నెల 15న కొలంబో వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య జరిగే హై వోల్టేజ్ మ్యాచ్ ప్రభావం ప్రయాణ రంగంపై స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అభిమానులు భారీగా కొలంబోకు వెళ్లేందుకు సిద్ధమవుతుండటంతో విమాన టిక్కెట్ ధరలు అమాంతం పెరిగాయి. ముంబై--కొలంబో--ముంబై రూట్‌లో విమాన టిక్కెట్ ధర నిన్న ఉదయం రూ.60,000గా ఉండగా, ప్రస్తుతం మరింత పెరిగినట్లు సమాచారం. ముంబై నుంచి కొలంబోకు ఎకానమీ క్లాస్ టిక్కెట్ ధర సుమారు రూ.60,000 ఉండగా, ప్రీమియం ఎకానమీ ధర రూ.84,000 వరకు చేరుకుంది. శ్రీలంక ఎయిర్‌లైన్స్‌లో బిజినెస్ క్లాస్ టిక్కెట్లు రూ.1.34 లక్షల వరకు పలుకుతున్నాయి. సాధారణంగా రూ.30,000 పరిధిలో ఉండే ఢిల్లీ--కొలంబో టిక్కెట్ ధర ప్రస్తుతం రూ.90,000కు పెరగడం గమనార్హం. బిజినెస్ క్లాస్ టిక్కెట్ ధరలు రూ.1.92 లక్షల నుంచి రూ.2.25 లక్షల వరకు చేరుకున్నాయి. భారత్--పాక్ మ్యాచ్‌పై భారీ ఆసక్తి ఉండటంతో డిమాండ్ ఒక్కసారిగా పెరగడం దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. మొదట భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, పలు దఫాల చర్చల అనంతరం మ్యాచ్‌కు అంగీకరించడంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. దీంతో విమాన టిక్కెట్లతో పాటు కొలంబోలో హోటల్ ధరలు కూడా భారీగా పెరిగాయి. ఫిబ్రవరి 14, 15 తేదీల్లో త్రీ స్టార్, ఫైవ్ స్టార్ హోటళ్లలో డబుల్ బెడ్ రూమ్ ధరలు రూ.1.05 లక్షల నుంచి రూ.1.06 లక్షల వరకు ఉండగా, సాధారణ రోజుల్లో ఇవి రూ.40,000 నుంచి రూ.50,000 మధ్యలోనే ఉంటాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com